# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 21, మార్చి 2023 8 పేజీలు


## జిల్లాలో ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి



2 లో..

## గడీల పాలన పోవాలి
# ప్రజా రాజ్యం రావాలి

వివరాలు 2 లో..



- అడవి మన హక్కు, మనల్ని ఆపేదెవ్వడు..
- నాటి వైయస్ఆర్‌ను మరిపిస్తున్న భట్టి విక్రమార్క...
- 40 ఏళ్లుగా ప్రాతినిధ్యం లేని పిప్రి ప్రాంతం నుండి పాదయాత్ర
- హడావిడి ఆర్భాటాలు లేకుండా జనంలో ఒకడిలా
- ప్రజలకు భరోసానిస్తూ, ధైర్యం చెబుతూ...

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

భట్టి విక్రమార్క పాదయాత్ర 5వ రోజుకు చేరింది.

## ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి



2 లో..

- జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్,ప్రభాతవార్త: ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం సిరికొండ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ఆదిలాబాద్‌జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం అనే కార్యక్రమం ద్వారా మారుమూల ఆదివాసీలకు వైద్య సదుపాయాలను అందించాలని సదుద్దేశంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

పండుగలను ప్రజలందరు కలిసికట్టుగా ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఈ నెల 23న ప్రారంభం కానున్న రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం పెద్దలతో శాంతి సూవేశం



2 లో..

## ప్రజలకు పోలీసులు అండగా నిలబడాలి



2 లో..

- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి, పోలీసుల గౌరవం మరింత పెంచేవిధంగా పోలీసు అధికారులు కృషిచేయాలని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజాఫిర్యాదుల విభాగం ఏర్పాటుచేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో ఎస్పీకి తెలియజేశారు.

## ప్రేమపేరుతో వేధింపులు
# యువతి ఆత్మహత్య



2 లో..

వివరాల్లోకి వెళితే మార్చి 18వ తేదిన సాయంత్రం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎంబడి సాయిష్మా అనే అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నలిమెల వినయ్ కుమార్ కొంతకాలంగా ప్రేమ పేరుతో, పెళ్లి చేసుకోవాలని పదేపదే తనను వేధింపులకు గురి చేశాడని చెప్పి వాపోయారు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసిన కారణంగా మరో యువతి ఆత్మహత్య, సోమ వారం చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందింది..



నలిమెల వినయ్

# గడీల పాలన పోవాలి, ప్రజా రాజ్యం రావాలి

**మొదటిపేజి తరువాయి :** ఆదిలాబాద్ జిల్లా పాదయాత్ర ముగించుకుని సోమవారం రోజున ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం జామ్గాం, జైనూర్ పవర్ గూడ, ఉసేగాం, పోచంలొద్ది, జామ్నే గ్రామాలలో సోమవారం పాదయాత్ర కొనసాగింది. బట్టి విక్రమార్క గిరిజనులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. అక్కడి ప్రజలు మాకు నీళ్లు అందడం లేదని, ఇండ్లు లేవని, పాత ఇందిరమ్మ ఇల్లు కూడా రాకుండా చేశారని, గడ్డి కొట్టాలు రేకుల ఇళ్లలో ఉంటున్నామని, వారస



త్వంగా వస్తున్న భూములను పేరు మార్చుకోవడం కోసం 4000 లంచం అడుగుతున్నారని అడవి బిడ్డలమైన మమ్మల్ని అడువుల్లోకి పోనివ్వడం లేదని పెళ్లిళ్లకు ఇతర శుభాకార్యాలకు చిన్న పందిరి కూడా వేసుకోనివ్వడం లేదని, వేస్తే జరిమానాలు విధిస్తున్నారని వారు గోడు వెళ్ళబొతున్నారు. మిషన్ భగీరథ ట్యాంకులు కట్టి బిల్లులుతీసుకుని పోయారని, నల్లాలు మాత్రం బిగించ లేదన్నారు. అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. హస్తకళా కేంద్రంలోని చిన్నా రులతో ఆప్యాయంగా మాట్లాడారు. మంచిగా చదువుకోవాలని భవిష్యత్తులో ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని చిన్నారులను ఆశీర్వదించారు.

**---హుషారుగా, హడావిడి....ఆర్భాటాలు లేకుండా...**

ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్తూ...ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ...ప్రతి గుండెను తడుతూ... అందరికీ



భరోసా ఇస్తూ, సామాన్యులకు చేరువుగా, ప్రతి గడపను తాకుతూ, ప్రతి ఒక్కరి గోడు వింటూ... మీ కోసమే వచ్చాను, మీకు అండగా ఉంటా.. అని ధైర్యం కల్పిస్తూ. మరోసారి నాటి వైఎస్ఆర్ పాదయాత్రను గుర్తు తెచ్చేలా కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష రథసారథి భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న పాదయాత్ర..ప్రతి గుండెను తాకుతూ, ప్రతి మనస్సును కదిలిస్తూ... క్యాడర్‌లో స్ఫూర్తి నింపుతూ..భవిష్యత్ మీద భరోసా కల్పిస్తూ, ప్రవేట్ సైన్యంతో దగ్గరగా వచ్చిన వారికి తోపుడులేదు...పోలీసుల ఆంక్షలు అంతకన్నా లేవు... సాధారణంగా...సీదా సాధీగా ప్రజలలోకి వెళ్తూ... తయ ప్రాంతంలో ఉన్న సాధారణ ఎమ్మెల్యేలనే వారి పదవి కాలంలో ఒక్కసారి కూడా కలవని అక్కడి, మనుషులు రాష్ట్ర ప్రతిపక్ష నేత భట్టి విక్రమార్కను నేరుగా కలవడం తనతో వారి బాధలు, సమస్యలను చెప్పుకోవడం అక్కడ ఉండే వివిధ తెగలు, జాతుల ప్రజలకు చాలా సంభ్రమాశ్చర్యంగా ఉంది...

**---భరోసా ఇస్తూ...ధైర్యం కల్పిస్తూ**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, అమాయక ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని ప్రజలకు నేరుగా వచ్చిన ఈ అవకాశం వారు చెపుతున్న సమస్యలను వింటూ వారికి రేపటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలను తీరుస్తాము అని భరోసా ఇస్తూ..మీకు నేను అండగా ఉంటా, మీ సమస్యలను తీర్చే వరకు నేను పోరాటం చేస్తా అని వారికి ధ్యైరం కలిపిస్తూ యాత్ర కొనసాగిస్తున్నారు భట్టి విక్రమార్క...

**---నలభై ఏళ్లుగా ప్రతినిధ్యం లేని ప్రాంతం నుండి యాత్ర మొదలు**

ఆదిలాబాద్ జిల్లాలో బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేక నలభై ఏళ్లు, అలాంటి ప్రాంతం నుండి యాత్రను మొదలు పెట్టడం అనేది నిజంగా రాజకీయంగా సాహసమే అని చెప్పాలి, కానీ భట్టి విక్రమార్క గురించి తెలిసిన వారు చెప్పే మాటలు వింటే ఆయన రాజకీమ ప్రస్థానం మొత్తం సాహసమే అంటారు. ఖమ్మం జిల్లా సహజంగానే కమ్యూనిస్టులు బలంగా ఉంటారు అందునా మధిర వారికి పెట్టని కోట వారికి తోడు 2009లో మహా కూటమితో టీడీపీ, తెరాసా పొత్తు, ఆ నాడు ఆ మహా కుటమి నాయకులు అన్న మాటలు వింటే కూటమి గెలిచే మొదటి సీట్ మధిర అన్నారు చాలా మంది రాజకీయ విశ్లేషకులు, మధిరలో భట్టి విక్రమార్క మొదటి సారి పెద్ద సాహసం చేస్తున్నాడు అని కానీ ఆ ఎన్నికల్లో విజయం భట్టి విర్కమార్కను రాష్ట్ర స్థాయిలో పేరు మర్మోగేలా చేసింది.

**---నాటి వెఎస్సార్‌ను గుర్తుకు చేస్తూ....**

నాడు మండు వేసవిలో వైఎస్సార్ పాదయాత్ర మొదలు పెట్టి దేవేళ్లలో ప్రారంభమైన రోజు వరుణుడు కరుణించాడు అలాగే భట్టి విక్రమార్క పాదయాత్ర మొదలు పెట్టిన పిప్రిలో కూడా వరుణుడు ఆశీర్వదించడంతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్నది అని యావత్ తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## పండుగలను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి

**మొదటిపేజి తరువాయి :**

రానున్న రాంజాన్ మాసం సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి పోలీసు శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ కమీసనర్లు, విద్యుత్, కమర్షియల్ టాక్స్, గ్రామీణ నీటి పారుదల శాఖల అధికారులు, మసీదు కమిటీ పెద్దలు, మైనార్టీ నాయకులు, ముస్లీం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ప్రజలందరు కలిసికట్టుగా ప్రశాంత వాతావరణంలో పండుగను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ఆధ్వర్యంలో మసీదులలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, రాత్రి 11గం॥ల వరకు అందరి సమన్వయంతో పండ్ల దుకాణాలు నిర్వహించు కోవచ్చని, రంజాన్ మాసంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, గ్రామాలలో పంచాయతీరాజ్, పట్టణంలో మున్సిపల్ శాఖ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, మసీదులు, ఈద్గాల వద్ద విద్యుత్ దీపాల ఏర్పాట్లు, మరమ్మత్తు చర్యలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల, బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ల పరిధిలో రంజాన్ పండుగ సందర్భంగా బట్టల పంపిణీ, ఇఫ్తార్ విందు కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత తహసిల్దార్లకు తగు సూచనలు, సలహాలు అందించి కార్యక్రమాలు శాంతియుతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా దుకాణాలను నిర్వహించే సమయం, ఆదివారం నిర్వహణపై కమర్షియల్ టాక్స్ అధికారులు అవకాశం కల్పించాలని తెలిపారు. రంజాన్ సందర్భంగా ప్రభుత్వం అందించే గిఫ్ట్ పంపిణీ కార్యక్రమం సామరస్యంగా జరిగే విధంగా అధికారులు, ముస్లిం మత పెద్దలు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్.ఇ.ఓ.లు వేణు, శ్యామలతేవి, మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మంచిర్యాల, శ్రీరాంపూర్, మందమర్రి స్టేషన్ హౌజ్ అధికారులు వెంకటేష్, బి.రాజు, మహేందర్ రెడ్డి, మసీదు కమిటీ పెద్దలు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### ... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :**

జిల్లాలో ఆధార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో అదనపు ఎఎస్పి అచ్చేవ్వర్‌రావు, ఆర్‌డిఓ రాజేశ్వర్లతో కలిసి ఆధార్ నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, మీసేవా కేంద్రాలు, బ్యాంకులో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాల ద్వారా ఆధార్



నమోదును వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆధార్ నమోదు ప్రక్రియకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూఐడీఏఐ అసిస్టెంట్ మేనేజర్ మహ్మద్ సుభాన్, ఈడీఎం గీతం, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## -ప్రేమ పేరుతో వేధింపులు
# యువతి ఆత్మహత్య

**మొదటిపేజి తరువాయి :**

తనకి ఇప్పటికే వేరే ఆయనతో నిశ్చితార్థం అయిందని నన్ను హించవద్దని సాయిష్మా కోరిన వినయ్ వినలేదని, నన్ను ప్రేమించకపోయినా పెళ్లి చేసుకోకపోయినా నీ తల్లి,తండ్రిని చంపేస్తానని నీ సంగతి చూస్తానని అమ్మాయిని వేధింపులకు గురి చేశాడని చాలాసార్లు ఫోన్లు చేసి టార్చర్ పెడుతూ నువ్వు చచ్చిపో అని బెదించాడని అతని వేదింపులు తట్టుకోలేక మనస్థాపానికి గురై సాయిష్మా గత శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన అమ్మాయిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తీసుకువచ్చారు అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించడం జరిగింది. సాయిష్మా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 20 సోమవారం రోజున మృతి చెందింది. వినయ్ కుమార్ వల్లే తన కూతురు చనిపోయిందని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వినయ్ పై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దండేపల్లి పోలీసులు తెలిపారు.

**-మా కూతురుని ప్రేమ పేరుతో వేధించి చంపాడు, సాయిష్మా చిన్నాన్న...**



శనివారం సాయంత్రం ఎవరు లేని సమయంలో కారులో వచ్చి కారు ఇంటి ముందు ఆపి నాతో వస్తారా రావా లేచి పోదామని, లేకపోతే నేను చచ్చిపోతాను నువ్వు చచ్చిపో అని మా అమ్మాయిని హింసించడంతో అప్పటికే నిశ్చితార్థమైన ఆమె విదిలేని పరిస్థితుల్లో కుటుంబ గౌరవానికి విలువ ఇచ్చి, ఈ విషయం బయటకు తెలిస్తే కుటుంబం పరువు పోతుందని భావించి ఆత్మహత్యయత్నాకి పాల్పడిందని ఆయన ఆరోపించారు. ఇంత ముందు కూడా వేరే ఇద్దరు అమ్మాయిలను వేధించాడని అమ్మాయి తరుపు బంధువలను, వాళ్ళ అమ్మ ఆరోపణలు చేశారు. సాయిష్మా అమ్మ వాడిని కఠినంగా శిక్షించాలని మకు తగిన న్యాయం జరిగేలా చూడాలని కోరుకుంటుంది.

## ఆదివాసీలు అన్ని రంగాల్లో
# అభివృద్ధి సాధించాలి

**మొదటిపేజి తరువాయి :**

ఈ వైద్య శిబిరంలో రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ద్వారా ఉట్నూర్



పీహెచ్‌సీ ద్వారా నిష్ణాతులైన వైద్యుల బృందం ద్వారా ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల 20 గ్రామాలకు చెందిన 400 మంది ప్రజలు, ఆదివాసీలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో డాక్టర్లతో సూచించిన మందులను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీఐలు ఎం నైలు, ఐ సైదారావు, ఎస్సైలు డి సునీల్, నీరేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసులు
# అండగా నిలబడాలి

### - జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

**మొదటిపేజి తరువాయి :**

ఎస్పీ వారి సమస్యలను ఓపిగ్గా తెలుసుకుని సమస్యలను సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల సహాయం కావాలనుకున్న వారు పోలీస్‌స్టేషన్‌లో నిర్భయంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సామాన్య ప్రజలకు పోలీసులు అండగా నిలబడాలని, వారితో స్నేహభావంతో మెసులుకోవాలని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు కబనడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599కు సమాచారం తెలియజేయాలని కోరారు.

# అడెల్లి పోచమ్మ ఆలయంలో చీరలు, ఓడిబియ్యం వేలంపాట

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలో వెలసిన శ్రీ మహాపోచమ్మ పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ ఆలయంలో చీరలు, కనుమలు ప్రోగు చేసుకునే హక్కు, ఓడిబియ్యం, ఒక సంవత్సరం వివిధ లైసెన్సు, హక్కు నిమిత్తం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు బహిరంగ వేలంపాట నిర్వహించారకు. చీరలు కనుమలు పోగు హక్కుకు 4.74000 రూపాయలకు వెంకట రమణ (జామ్) దక్కించుకున్నారు. ఇతరములు 69000 రూపాయలకు షేక్ హుస్సేన్ నిర్మల్, ఓడిబియ్యం పోగు చేసుకునేందుకు ఎవరూ రానందున ఈ వేలంపాటని రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కార్య నిర్వహణ అధికారి రంగు రవికిషన్, ఇన్స్పెక్టర్ ఆదిలాబాద్ రాజమౌళి, చైర్మెన్ ఐటి చందు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ రమణరావు, రికార్డు అసిస్టెంట్ బుచ్చన్న, సోనీ, ప్రజలు, రాకేష్ రావు, శేఖర్‌గౌడ్, రాము పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో నిర్మల్ విద్యార్థుల ప్రతిభ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్‌లో రవి శ్రీ ని యూనిక్ వర్సిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉగాది మహోత్సవ కూచిపూడి నృత్య ప్రదర్శనలో నిర్మల్ పట్టణానికి చెందిన విద్యార్థులు మైర రెడ్డి,



శాన్విక, వేదాన్షి, కృష్ణ ప్రియ,భార్గవి, అద్వైత, హారిణి, సాయి రితికలు ప్రతిభ కనబరిచి డైరెక్టర్ రవి శ్రీ, జబర్దస్త్ అప్పారావు చేతులమీదుగా పురస్కారాలను వీరు అందుకున్నారు. ఈ సందర్భంగా కూచిపూడి నేర్పిన గురువు ఏలేటి అంజలిరెడ్డి విద్యార్థులను అభినందించారు.

# నిర్మల్ వార్త



## వన్యప్రాణుల దాహార్తిని తీర్చేలా ఏర్పాటు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

మూగజీవాల గొంతు తడిపేందుకు అడవులలో నీటి నిల్వలు చేసేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వేసవికాలం కావడంతో దాహార్తి కోసం వన్య జీవాలు గ్రామాల్లోకి రావడం రోడ్డుపైకి వచ్చి మృత్యువాత పడడం జరుగుతుంటాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మామడ, పెంబి, ఖానాపూర్, కడెం, లక్ష్మణచాంద ప్రాంతాలలో చెక్ డ్యాములు నీటి కుంటలు కాంటూరు కందకాలు వంటి వాటిలో సోలార్ మోటార్లు బిగించి నీటిని నింపుతున్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మినగర్ తాండాలో సర్పంచ్ పవర్ రాజేష్ సీసీ రోడ్డు పనులనఉ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంఛ్ చౌహాన్ ప్రకాష్, వార్డు సభ్యులు జాదవ్ పూర్ణబాయి, జాదవ్ ధన్‌రాజ్, రాథోడ్ దేవిదాస్, చవాన్ శ్యామ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## చాణక్య హైస్కూల్‌లో సప్తరంగ్ వార్షికోత్సవం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక దివ్యాగార్డెన్‌లో చాణక్య హైస్కూల్ సప్తరంగ్ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎ.రవీంధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ సరస్వతి తల్లి కొలువుదీరిన నిర్మల్ జిల్లా విద్యార్థులు కష్టపడి చదివి జిల్లాలోనే ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఆర్డీవో స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళితో ముందుకు వెళ్లాలన్నారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో శ్రమిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, బాసర ట్రిపుల్‌ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.పావని, మండల విద్యాధికారి కె.శంకర్, డఆక్టర్ ఎ.చక్రధరి, డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి, జె.కృష్ణమోహన్‌రావు, సీనియర్ న్యాయవాది, పాఠశాల డైరెక్టర్లు సి.హెచ్. వెంకట్‌రెడ్డి, ప్రమోద్‌రావు, ప్రభాకర్, శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి సుందర్, వైస్ ప్రిన్సిపాల్ సతీష్, రామ్ ప్రసాద్, ఏవో, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనకై గంగపుత్రులకు శిక్షణ

భైంసారూరల్, ప్రభాతవార్త :



గంగపుత్రులకు ఉపాధి కల్పనకై భైంసా మండల కేంద్రంలోని దేగాం గ్రామంలో గంగపుత్రులకు ఎవడి సుమలత రెండు రోజులు శిక్షణ ఇవ్వడం జరిగింది. వారి జీవనోపాధి శిక్షణలో చదివి నేర్చుకోవాలన్నారు. గంగపుత్రులకు తెలంగాణ ప్రభుత్వం నుంచి చేకూర్చిన సదుపాయాలను తెలుసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమలో ఎప్డి అసిస్టెంట్ రాజేశ్వర్, గంగపుత్రుల అధ్యక్షులు రవి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ముధోల్, ప్రభాతవార్త :



మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తరోడా గ్రామ సర్పంచ్ శ్వేత రవికిరణ్‌గౌడ్ అన్నారు. ముధోల్ మండలంలోని తరోడా గ్రామలో సోమవారం సర్పంచ్ శ్వేత రవికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గ్రామంలో ఉన్న 28 సంఘాలకు రూ.4.50 లక్షలు వడ్డీలేని రుణాలు మంజూరు జరిగిందని, కేసీఆర్ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బండారి గంగాదర్, ఉప సర్పంచ్ నూర్జహ యయ్యఖాన్, వార్డు సభ్యులు రాములు, సీసీ పోశెట్టి, వివోఏ ఓమేశ్వర్, గ్రామ సంఘం అధ్యక్షులు భూషి రాధ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ కిట్లను పంపిణీ చేసిన ఎంపిపి పద్మ రమేష్

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున ఎఫ్ఎఫ్‌సి ఓస రాజేశ్వర్, ఎంపిడివో మోహన్, ఎంపివో నసీరుద్దీన్, వైస్ ఎంపిపి కల్పన, ఎంపిటిసిలు తిప్పని రాజేశ్వర్, అనిత సురేష్, బూసి రమ ముత్యం, కంకల కళ్యాణి, గోవర్ధన్, లక్ష్మి రమేష్, గుజ్జారి గణేష్, ఎస్ఓలు నవిత, మోహన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్పిటిసి

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి స్థానిక బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రంను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండవేడిమి తీవ్రత ఉండడంతో అందుబాటులో చలివేంద్రాలు ప్రజల దాహార్తి తీరుతుందన్నారు. ముఖ్యంగా ప్రయాణీకులకు దాహం తీర్చడానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం నూతన గ్రామపంచాయతీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురళీకృష్ణ, ఉప సర్పంచ్ కరిపె విలాస్, ఎంపిటిసి వనజా శేఖర్, వార్డు సభ్యులు వెలిశాలి తిరుమల చారి, కో ఆప్షన్ సభ్యులు కండెల భూమన్న, దినేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేజీబీవీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



ఎస్సీ, కేజీబీవీ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలను వరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్ టియు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, కేజీబీవీ హాస్టల్లో పనిచేసే వరక్రర్లు చాలి చాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. వర్కర్లకు ఆరు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనం 26000 రూపాయలు అందించాలన్నారు. పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్లో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి మండలం సోమగూడెం గ్రామానికి చెందిన దొడ్డ శిరీష తాను బి.కాం. చదువుకొని కంప్యూటర్లో పిజిడిసిఎ., ట్యాలీ పూర్తి చేశానని, తనకు కంప్యూటర్ వర్క్ సంబంధించి ఉద్యోగం కల్పించి ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీనగర్ ప్రాంతానికి చెందిన జాడి శ్రీలత తన మామ పేరిట గర్మిళ్ళ శివారులో భూమి ఉందని, ఆయన మరణానంతరం తన భర్త అయిన రాజు కూడా మరణించారని, తన వాటాకు రావలసిన భూమిని తన పేరిట విరాసత్ చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఊత్కూరు గ్రామానికి చెందిన అంతర్గుల రాంబాయి తన దరఖాస్తులు నాతల్లిదండ్రులు సంపాదించిన భూమిని కొనుగోలు చేసి నా ఇంటికి దారి లేకుండా అడ్డుగా గోడకట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుంటూ మాకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం విద్యార్థినులు ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం ఏర్పాటు కోసం నిర్మించి భవనాన్ని మాకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన ప్రజలు ఈ నెల 17వ తేదీన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్వహించిన కేటాయింపులో మోసం జరిగిందని, ఈ విషయమై విచారించి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ తన దరఖాస్తులో జైపూర్ మండలంలో ఉన్న గ్రామాలలో కొందరు తక్కువ రేటుకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి ఫామ్ ల్యాండ్ పేరుతో శ్రీగంధం చెట్లను పెడుతూ ఏజెంట్ల ద్వారా చైన్ లింక్ వినియోగించి తప్పుడు ఒప్పందాలతో ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, లే అవుట్ లేకుండా ప్రభుత్వ ఆదాయినికి గండి కొడుతున్నారని, ఈ విషయమై విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. బెల్లంపల్లికి చెందిన రామెళ్ళ భూమయ్య, రాజశేఖర్, స్వామి, సింగతి సత్తమ్మలు తమ తండ్రి సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసి ఏండ్లుగా ఆసగు చేస్తుండగా ఆయన మరణానంతరం మేము సాగు చేసుకుంటామని, ఇట్టి భూమిపై కొందరు పట్టా చేసుకోవడం జరిగిందని, ఈ విషయమై బెల్లంపల్లి కోర్టులో కేసు నడుస్తుందని, కావున జారీ చేసిన పాస్ పుస్తకాలు, ములేషన్ ఎంట్రీలు రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన గొల్ల సత్యనారాయణ దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేటాయించిన 23(3 వాలర్) స్కూటీలలో 16 పంపిణీ చేయడం జరిగిందని మిగిలిన వాటిని అర్హులైన వారికి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం బుద్ధగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి బానమ్మ తనకు గ్రామ శివారులో గల భూమిలో కొందరు ఆక్రమించుకొని తన పేరిట ధరణిలో రికార్డు చేసుకున్నారని, ఈ రికార్డును రద్దు చేసి తన భూమిని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ నేరాలకు పాల్పడిన వ్యక్తులను బైండోవర్

జన్నారం, ప్రభాతవార్త



అటవీ నేరాలకు పాల్పడిన వ్యక్తులను అటవీ అధికారులు తహసిల్దార్ ముందుర బైండోవర్ చేశారు. కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం పరిధిలోని జన్నారం డివిజన్‌లోని చింతగూడ, బొమ్మేన, పైడిపెల్లి, కిష్టాపూర్, కొత్తుర్ పల్లె, రేండ్లగూడ, కవ్వాల్ కొత్తపేట, దేవునిగూడ పలు గ్రామాలకు చెందిన వారు వన్యప్రాణుల వేట, అక్రమ కలప రవాణ, పోడు భూములన వ్యవసాయం అక్రమ చెట్లను నరికివేతకు గురిచేయడం వంటి నేరాలకు పాల్పడినందున సోమవారం రోజున అటవీ క్షేత్రాధికారి ఆఫీస్ జోద్దిన్ తహసిల్దార్ ఈక్యాల కిషన్ ముందర బైండోవర్ చేశారు. ఈసందర్భంగా వారికి తహసిల్దార్ కిషన్ తగు సూచనలు తెలియజేస్తూ మరోకసారి అటవీ నేరాలకు పాల్పడితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమాన కట్టవలసి వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



అపరిష్కృతంగా ఉన్న సింగరేణి కార్మికుల పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టీయూసి ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు డిమాండ్ చేశారు. బాయి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ3, 3ఏ గనిని ఐఎన్టీయూసీ నాయకులు సందర్శించారు. గ్యాస్ లీక్ ఘటనతో లే ఆఫ్ ప్రకటించి, తిరిగి ఉత్పత్తి ప్రారంభించిన తరుణంలో ఐఎన్టీయూసి నాయకులు కార్మికులతో మాట్లాడి గనిలో వెంటిలేషన్, పని స్థలాల్లో పరిస్థితులు, మాన్‌రైడింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ అధికారుల తప్పిదానికి కార్మికులను డిస్మిస్ చేయడాన్ని ఐఎన్టీయూసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్ కం టాక్స్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని అన్నారు. కార్మికుల మారు పేర్ల సమస్య, మెరుగైన వైద్య సదుపాయం, హాస్పిటల్‌లో డాక్టర్ల కొరత, సేఫ్టీ మీటింగ్స్ వంటి పలు విషయాలపై చర్చ జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి నాయకులు గరిగ స్వామి, వలవేన శ్యామ్, కృష్ణమూర్తి, సమ్మ రాజయ్య, భీమ్ రవి, మనోజ్, పెట్టం శ్రీనివాస్, తిరుపతి, వెంకటేశ్వర్లు, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోనకల్ గ్రామ దిన, వారసంతల వేలం పాట

జన్నారం, ప్రభాతవార్త

పోనకల్ గ్రామంలోని దిన, వారసంతల వేలం పాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ జక్కు భూమేష్, కార్యదర్శి రాహుల్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామంలో జరిగే దిన సంత, అదేవిధంగా ప్రతి మంగళవారం జరిగే వారసంతలకు ఈ నెల 23తేది రోజున వేలం పాట ఉంటుందని ఆసక్తి ఉన్నవారు వేలం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు డిపాజిట్లు స్వీకరించబడునని 12గంటల అనంతరం వేలం పాట నిర్వహించబడునని తెలిపారు. వార సంత వేలం పాట పాడువారు 10 వేల రూపాయలను గ్రామసంచాయతీ కార్యాలయంలో డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

## సాహిత్యం సమాజ హితానికి దిక్సూచిగా ఉండాలి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



కవులు, రచయితలు తమ రచనలలో సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించాలని లక్షెట్టిపేట ఎంఈఓ కాసుల రవీందర్ అన్నారు. సాహితీ స్రవంతి లక్షెట్టిపేట ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం శోభకృత్ నామ ఉగాది కవి సమ్మేళనం ఘనంగా జరిగింది. సంస్థ అధ్యక్షులు శ్రీమతి ల్యాదాల గాయత్రి అధ్యక్షతన స్థానిక గుడ్ షెపర్డ్ హైస్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కవులు ప్రజల పక్షాన నిలబడి సమాజాన్ని మేలుకొలిపే కవిత్వం రాయలని సూచించారు. ఆ తర్వాత జరిగిన కవిసమ్మేళనంలో శ్రీగోపగాని రవీందర్, కొండు జనార్ధన్, రాచకొండ శ్రీనివాస్, ఐ.వి సుబ్బారాయుడు, కందుల తిరుపతి, అబ్దుల్ గఫార్, కోమకుల సందీప్, ప్రవీణ్, కల్వల సంతోష్, పురం సుధాకర్, సలిగంటి మల్లేష్, లేదాళ్ళ జయ, నూటెంకి భారతి తదితరులు తమ కవితాగానంతో అలరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి నూటెంకి రవీంద్ర, ప్రచార కార్యదర్శి రాజకొండ శ్రీనివాస్‌లు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. తదనంతరం కవులను ఘనంగా సత్కరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుటుంబాన్ని జై జవాన్..జై కిసాన్ సీనియరన అడ్మిన్ పెరుకు సంఘం మండల అధ్యక్షుడు గడ్డం రాంచెందర్, స్థానిక ఎంపీపీ గడ్డం శ్రీనివాస్‌తో కలిసి సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.6వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముత్తె రాజన్న, మాజీ ఎంపీపీ ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పని స్థలాల్లో రక్షణ పరికరాలు విధిగా ధరించాలి

**-జనరల్ మేనేజర్(సివిల్) రమేష్ బాబు**

నస్పూర్, ప్రభాతవార్త



పని స్థలాల్లో విధిగా రక్షణ పరికరాలు ధరించాలని జనరల్ మేనేజర్(సివిల్) రమేష్ బాబు అన్నారు. సివిల్ విభాగం రక్షణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నస్పూర్ పట్టణంలోని నాగార్జున కాలనీ నుంచి రక్షణ వారోత్సవాల ర్యాలీని ఆయన ప్రారంభించారు. రక్షణ వారోత్సవాల్లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో సివిల్ పనులు నిర్వహిస్తు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణ సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ డిజిఎం సివిల్(క్వాలిటి) నాగేశ్వర రావు, శ్రీరాంపూర్ డిజిఎం(సివిల్) శివరావు, డిప్యూటి ఎస్ ఈ రాము, డిప్యూటి ఎస్ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(సివిల్) సత్యనారాయణ, సివిల్ విభాగం అధికారులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పై అవగాహన సదస్సు

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే6 గనిపై సోమవారం రక్షణ, సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఆచరణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, శ్రీరాంపూర్ ఏరియా మేనేజర్ బి.సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. ఉద్యోగులు విధి నిర్వహణలో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్, సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్‌లను విధిగా పాటించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ప్రమాద రహిత సింగరేణికి కృషి చేయాలని, ఉద్యోగులు విధులకు హాజరయ్యే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ఆర్కే 5,6 గ్రూప్ ఇంచార్జ్ ఏజెంట్ గోపాల్ సింగ్, సింటార్స్ ఎస్.ఓ.ఎంజీవిఎస్ విజయ్ కుమార్, ఆర్కే 6 ఎస్.ఓ.ఎం.ఈ.తిరుపతి, ఆర్కే5,6గ్రూప్ ఇంజనీర్ బి.వీరన్న రక్షణాధికారి కే.శ్రీనివాస్, సంక్షేమధికారి కే.సునీల్ కుమార్, పిట్ ఇంజనీర్ అందె శ్యామ్, ఇంజనీర్ ఆర్‌మహేష్, వెంటిలేషన్ ఆఫీసర్ ఆర్.రామ్ నర్సయ్య, సర్వే ఆఫీసర్, ఎస్‌పి వర్మ, పిట్ సెక్రటరీ చిలుముల రాయమల్లు, వెంగళ కుమారస్వామి, గని అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు,

# కాగజ్‌నగర్‌లో భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధుల సమావేశం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భాతరదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి సక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ముఖ్య మంత్రి కేసిఆర్ పనితనం చేడలేక బీజేపి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తూ విమర్శిస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్న సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలకు సేవ చేస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, డీఎంహెచ్ఓ, తహసీల్దార్, జిల్లాలోని ఆయా మండలాల జడ్పీటిసిలు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ రాజకొండ గిరీష్‌కుమార్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ నక్క పద్మ సునిల్

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని పెసరికుంట గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ నక్క పద్మ సునిల్ ప్రారంబించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కంటి పరీక్షల కోసం పట్టణాలకు వెళాల్సి వస్తుందని అవగాహన లోపంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు దృష్టిలోపానికి గురవుతన్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరు కూడా కంటి సమస్యలతో బాధ పడకూడదని కంటి పథకాలనికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. మన గ్రామ పంచాయతీలో ఈ కర్యక్రమం మూడు రోజుల పాటు ఉంటుందని గ్రామ పంచాయతీ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రావన కుమార్, డాక్టర్ మల్లికార్జున్, సీహెచ్ఓ జ్యోతి, డీఈఓ లలిత, ఆర్థోమెట్రిస్ట్ విరుపతమ్మ, ఏఎన్ఎంలు విజిత, జ్యోతి, ఆశా కార్యకర్తలు రజిత, సంగీత, దేవక్క, వార్డు సభ్యులు మచ్చ శ్రీనివాస్, రాజకొండ శ్రీనివాస్, కారోబార్ రాజ్‌కుమార్, కామేటి చంద్రశేఖర్, గ్రామస్థులు శంకర్ స్వామి, సతీష్, సునీల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ది సాధ్యం

-సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

... నీళ్లు,నిధులు, నియామకాల హామీలు ఏమయ్యాయి

-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

-కాంగ్రెస్ యాత్రకు ఘన స్వాగతం

-అడుగడుగునా నీరాజనం

జైనూర్,ప్రభాతవార్త :

కాంగ్రెస్ అధికారంలో వస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర సోమవారం ఆసిఫాబాద్ జిల్లా చేరుకోగా జైనూర్ మండలం లో కొనసాగింది. అడుగ డుగునా ప్రజలు నీరాజనం పలుకగా సమస్యలు అడుగుతూ, భరోసా కల్పిస్తూ ఈ యాత్రను కొనసాగించారు. జంగాంలో హస్తకళ కళాకారులతో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోచంలొద్దిలో ఉన్న కేజీబివి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. జైనూర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలో రాకముందే టీఆర్ఎస్ నీళ్ల నిధులు, నియామకాల విషయంలో ప్రభుత్వ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. ఏ అభివృద్ధి కోసం కూడా సరైన రీతిలో నిధులు వెచ్చించడం లేదని విమర్శించారు. లిక్కర్ కేసులో కవిత పాత్ర ఉందని ఆమె అరెస్టు అవడం ఖాయమని అని





చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి, టిపిసిసి సభ్యుడు డాక్టర్ గణేష్ నాయకులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన టేలా శ్రీను ఈనెల 8న ప్రమాదశాత్తు రోడ్డు ప్రమాదంలో మృందించగా సోమవారం అతని కుటుంబాని పద్మశాలీ సేవా సంఘం పరమార్శించి సంఘం తరపున రూ. 10వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రంలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు కుడిక్యాల రాజమౌళి, ప్రధాన కార్యదర్శి హనుమాండ్ల కేదారి, మాజీ అధ్యక్షుడు సామల రాజన్న, రాపెల్లి సదానందం, సంఘం నాయకులు గొల్లపల్లి నాగేశ్వర్‌రావు, భోగ సత్యనారాయణ, సుదర్శన్, జగదీశ్వర్, ఓం ప్రకాష్; ఆడెపు సురవర్ధన్, తేలి శ్రీనివాస్, మామిడాల రామకృష్ణ, కొండ వెంకన్న, బండారి వెంకటేశ్వర్, పరికిపండ్ల సారంగపాణి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి విద్యలో రాణించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



చదువుకునే ప్రతీ విద్యార్థి విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సల్మాన్ పేర్కొన్నారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని జడ్పిఎస్ఎస్ ఉర్దూ పాఠశాలలో ఎఐఎంఐ ఎం ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కశిఫ్ హాష్మీ, కార్యదర్శులు షేక్ ఆరిఫ్, ఎండి అఫ్జల్, కోశాధికారి పాషా, సీనియర్ నాయకుడు అజిమ్ ఉద్దీన్, కార్యకర్తలు ఐమాన్ అమూది, శాబాజ్, అఫ్రోజ్‌ఖాన్, ప్రధానోపాధ్యాయుడు ఎండి నిజాం ఉపాధ్యాయులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్(టి) మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరగాల్సి న సర్వసభ్య సమావేశం కోసం లేక వాయిదా వేశారు. ఎంపీ డీఓ రాజేశ్వర్ తెలిపారు. మళ్లీ నిర్వహించే తేది త్వరలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు గమనించాలని కోరారు.

# యువతి అనుమానాస్పద మృతి

కెరమెరి,ప్రభాతవార్త :



కెరమెరి మండలంలోని అగురువాడ గ్రామానికి చెందని రేణుక (26) అనుమానాస్పదంగా మృతిచెందినట్లు జుగ్నాత లచ్చు తెలిపారు. లచ్చు తెలిపిన వివరాల ప్రకారం.. తమ కూతురైన రేణుక గత నాలుగు సంవత్సరాల క్రితం నిర్మల్ పట్టణంలోని జాగృతి ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా ఉద్యోగం చేస్తుంది. 19న ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తన కూతురు చనిపోయిందని మృతదేహాన్ని కెరమెరి తీసుకువచ్చానని తెలుపగా కెమెరా బ్రిడ్జి వద్ద ఉన్నట్లు తెలిపారు. తాను హుటాహుటిన అక్కడికి చేరుకుని ఆ యువకున్ని తాను ఎవరని అడగగా తన పేరు జాటోత్ రమేష్ 32 సవత్సరాలు నిర్మల్ పట్టణం యందు కిళ్ల కొట్టు నిర్వహిస్తున్నానని తన గ్రామంలో లక్ష్మిఏదవి పేట్ మండలం వెంటాపూర్ ములుగు అని అమ్మాయి నేను 2018 సంవత్సంలో పెళ్లి చేకున్నామని ఒకే గదిలో ఇద్దరి కలిసి ఉంటున్నామని ఆమె గర్భవతిగా 9 నెలలు నిండటంతో నొప్పులు వస్తే నిర్మల్ పట్టణం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడి వైద్యుడు రక్తం చాలా తక్కువగా ఉందని సిజేరియన్ చేసి బిడ్డను తీయాలని తెలుపగా సరేనన్నాను. మగ బిడ్డకు జన్మనిచ్చి మృతిచెందగా మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించాలని తీసుకువచ్చానని తెలిపారు. తన కూతురు మృతిపై అనుమానంగా ఉందని తనకు న్యాయం చేయాలని సోమవారం కెరమెరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

జైనూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయంలో సోమవారం ఐకేపి ఉద్యోగస్తులు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఐకేపి ఏపీఎం సుజాత మాట్లాడుతూ ఐకేపి ఉద్యోగులను ప్రభుత్వం జీవో నెం.11 జారీ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఐకేపిలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

# సలుగుపల్లిలో జిల్లా కలెక్టర్ పర్యటన

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి, ఊట్‌సారంగపల్లి పల్లె ప్రకృతి వనం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతివనంలో గతంలో పెట్టిన చెడు మొక్కలు తొలగించాలని సూచించారు. కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి యువకులకు కంటి పరీక్షలు చేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీపాల్, ఎంపీడిఓ మాధవి, ఎంపీఓ రమేష్‌రెడ్డి, సర్పంచ్ కొడిపె విమల, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధర్మయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు బొజ్జన్న



బోథ్, ప్రభాతవార్త:

గత రెండు రోజు క్రితం కురిసిన అకాల వర్షం, వడగళ్ల వానతో మొక్కజొన్న, జొన్న పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు స్వరాజ్యవేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. సోమవారం రైతులతో కలిసి బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామ పంట పొలాల రైతుల వివరాలను సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్, నేరడిగొండ, ఇచ్చోడ మండలాల్లో దాదాపుగా ఆరువేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని, గత 2020 నుంచి నేటి వరకు మన రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్, యాసంగి పంటల బీమా పతకాన్ని ఎత్తివేసిందన్నారు. 2005 సుప్రీం కోర్టు చట్ట ప్రకారం మన జిల్లా కలెక్టర్ వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ చేసే అధికారం ఉన్న తాను ఇప్పటి వరకు కూడా వ్యవసాయ అధికారులకు ఎలాంటి అదేశాలు జారీ చేయడం లేదన్నారు. ఇప్పటికైనా క్లస్టర్ వారీగా రైతుల వివరాల ప్రకారంగా సర్వే చేసి పంటల నష్టపోయిన రైతులకు పరిహారం అందించే విధంగా కృషి చేయాలన్నారు. ఆయన వెంట రైతులు ప్రభాకర్, సుదర్శన్, అశోక్, రమేశ్, ఊశన్న ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-ఐటీడీప ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్

ఉట్నూర్, ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఐటీడీప ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్ కుమార్‌లు అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. కడెం మండలంలో గోండుగూడకు చెందిన కర్స ంగ సూర్య తమ గ్రామంలో 11 మంది గిరిజన మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలు ఇప్పించాలని, కోటపెల్లి మండలంలో సర్వా యిపేట గ్రామానికి చెందిన గుగులోత్ సమయ్యానాయక్ ట్రైకార్ రుణం మంజూరు చేయాలని, ఇచ్చోడ మండలంలోని దుబార్పేటకు చెందిన చాకటి రమేశన, సాథ్ నెంబర్ గ్రామానికి చెందిన జాదవ్ రావ్ సింగ్ తమకు స్వయం ఉపాధికి రుణం మంజూరు చేయాలని కోరారు. రైతబంధు, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు సమర్పించారు. ఈకార్యక్రమంలో అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి కొమురంభీం బాలు, ఓఎస్‌డీ కిష్టయ్య, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, హెచ్ఓ సుదీర్ పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

-దాడిని ఖండించిన నేరడిగొండ జర్నలిస్టులు

నేరడిగొండ, ప్రభాతవార్త:



క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న పై, కార్యాలయం పై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలపై చర్యలు తీసుకోవాలని బోథ్ నియోజక నేరడిగొండ మండల కేంద్రంలోని 7200 తీన్మార్ మల్లన్న టీం స్థాని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో పవన్ చంద్రకు ఫిర్యాదు చేశారు. నిజాలను నిర్భయంగా రాసి ప్రజల ముందు పెడుతున్న నిక్కాసైన జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గు చేటని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని, దిక్కుతోచని స్థితిలో కేసీఆర్, కేటీఆర్ ఉన్నారని, చేసేదెమి లేక చివరకు ఇలా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ దాడిని ఖండిస్తూ నేరడిగొండ మండల జర్నలిస్టులు 7200 తీన్మార్ మల్లన్న టీంతో వెంట వెళ్లి దాడి చేసిన వారి ఒక్క ఆధారాలు చూపెట్టారు. ఫిర్యాదు చేసిన వారిలో నేరడిగొండ మండల కన్వీనర్ సంతోష్, కో కన్వీనర్ ప్రవీణ్, జర్నలిస్టు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహారి నిర్మాణానికి నిధులు మంజూరు

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని మైనార్టీల సంక్షేమంలో భాగంగా ప్రహారి గోడ నిర్మాణానికి రెండవ విడతలో మరో మూడు లక్షలు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మంజూరు చేశారు. నాలుగు లక్షల మంజూరు చేయగా, వచ్చే నెలలో మరో మూడులక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అందుకు గాను జడ్పీ కో ఆప్షన్ మెంబర్ తాహెర్‌బిన్ సలాం, మైనార్టీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గెలుపోటములు సహజం: అనిల్ జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



క్రీడల్లో గెలుపోటములు సహజమని జడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని పట్‌పడి గ్రామంలో గత 15రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈకార్యక్రమానికి అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన జట్లకు ఫస్ట్ ప్రైజ్ సందీప్, సెకండ్ ప్రైజ్ ప్రదీప్ బహుమతిని అందజేశారు. వారి వెంట ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, అల్వా శేఖర్, గణేష్, లకన్ సింగ్, భీకు పండు ఉన్నారు.

## పేదలకు అపన్న హస్తం

బోథ్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలు అపాన్న హస్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సోమవారం సొనాల, బాబెర తండాలకు చెందిన లబ్దిదారులకు ఎంపీపీ తుల శ్రీనివాస్ చెక్కులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల పరిశీలన

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కుంటాల రోడ్, బ్రిడ్జి నిర్మాణ పనులను జడ్పీటీసీ అనిల్ జాదవ్ సోమవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. ఆయన వెంట ఈఈ నర్సయ్య, ఏఈ అరవింద్, కాంట్రాక్టర్ రామారావు, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, అల్వ్ శేఖర్, గణేష్ ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## .నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలో అకాల వర్షాలువడగళ్ల వానలకు నష్టపోయిన రైతుల పంట పొలాలను సోమవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ పరిశీలించారు. ఈసందర్భంగా కనుగుట్ట గ్రామంలో పద్నాలుగు వందల ఎకరాల మొక్కజొన్న ఇతర పంటలు సాగు చేస్తున్న పంటలు ఈదురుగాలులకు నేలకొరిగాయి. పంట పొలాలను పరిశీలించి నివేదికను అందించాలని వ్యవసాయాధికారి ఏఓ విశ్వామిత్రను కోరారు. నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని , ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఆయన వెంట సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పోషణ పక్ష భాగంగా చిరు ధాన్యాలు, పోషక ధాన్యాలపై సీడీపీఓ సౌందర్య అవగాహన కల్పించారు. సోమవారం మండల కేంద్రంలో పోషణ పక్షం ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య శిశువు, ఆరోగ్యకరమైన బాలిక, గర్భిణీ, బాలింతల ఆరోగ్యంపై 15రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, ఉమారాణి, విమల, శివాజీ, హెల్త్ సిబ్బంది, హరికుమార్, లలిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని నర్సాపూర్ (బి) గ్రామపంచాయతీలోని గొట్టి గోండు గూడ గ్రామంలోని కుమ్రా వారి పెండ్లి వేడకల్లో ఎంపీపీ పంద్ర జైవంత్ సోమవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వివాహ వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పెందూర్ కళావతిబాండు, మెస్రం నాగోరావు, గ్రామ పటేల్ కుంమ్ర హన్మంతరావు, మంగం సీతారాం, గొద్దిరావు, వివిధ గ్రామాల పటేళ్లు పాల్గొన్నారు.

## జిమ్నాస్టిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో అర్యభట్ట విద్యాలయంలో ఆదివారం సాయంత్రం జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. సంఘం జిల్లా చైర్మన్‌గా మూసుకు బాపు శ్రీవర్ధన్‌రెడ్డి, అధ్యక్షులుగా కృష్ణారెడ్డి లకిడి, ప్రధాన కార్యదర్శిగా లాల శివకుమార్ శ్రీ వాస్తవ్, కోశాధికారిగా ప్రదీప్ ములకల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ అబ్జర్వర్ కె. విజయపాల్‌రెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అబ్జర్వర్ విలాస్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి పార్థసారథి, ఎన్నికల అధికారి అల్లూరి దయానంద్‌రెడ్డి, జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విఠల్‌రెడ్డి, నాందేవ్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు

### -పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణ వాసులకు కనీస మౌలిక వసతులు కల్పించాలన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే జోగురామన్న ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. స్థానిక తిర్పెల్లి, రవీంద్రనగర్ తదితర వార్డుల్లో జరుగుతున్న రహదారి, మురికి కాల్వల నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిపై ఆరా తీశారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈమేరకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ పట్టణ సుందీకరణతో పాటు మౌలిక వసతుల కల్పన కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ కోవరవి, సాయి ప్రణయ్ తదతరులు పాల్గొన్నారు.

## ఆర్కే న్యూటెక్ గనిలో అదనపు బొగ్గు నిల్వలు తీసేందుకు అనుమతి

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గని సీడిప్‌లోని బొగ్గు నిల్వలు తీసేందుకు అనుమతులు వచ్చాయని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం గనిపై జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, గనిలో సీ డిప్‌కు అనుమతులు రావడంతో గని జీవిత కాలం మరో మూడేళ్లు పెరిగిందని తెలిపారు. భూగర్భ గనులను కాపాడుకోవల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని, కొత్తగా వస్తున్న ఉద్యోగులు వృత్తి నైపుణ్యాలు పెంచుకొని పని స్థలాల్లో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. 41 రోజుల ముందుగానే గని వార్షిక ఉత్పత్తి లక్ష్యం సాధించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం త్యాగరాజు, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఏజెంట్ సత్యనారాయణ, గనిమేనేజర్ స్వామి రాజు, ఇంజనీర్ రవి చరణ్, రక్షణాధికారి రమేష్, సంక్షేమాధికారి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

రెబ్బెన,ప్రభాతవార్త :

శ్రీ కోదండ రామాలయం గోలేటి ప్రాంగణంలో సోమవారం హిందూ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుల్బాం చక్రపాణి, అధ్యడిగా గోలెం విలాస్, ఉపాధ్యాక్షులుగా కోరుట్ల యాదగిరి, బత్తిని రమేష్, దుర్గం వసంత్‌రావు, లెకూరి సుధాకర్, మోసం గోపాల్, ప్రధాన కార్యదర్శిగా యాంసని సతీష్, కార్యదర్శులుగా రాయిల్ల నర్సయ్య, ఓరం కిరణ్, ఇందురి నాగేందర్, కోట సుభాష్, మడావి సురేష్, అల్లాడి విశ్వేశ్వర్, సలహాదాఉలుగా మల్రాజు శ్రీనివాస్‌రావు, పత్తెం రాజబాయి, నలగొండ సదాశివ్, గుండేటి వీరస్వామి, లావుడ్యా దుప్పనాయక్, దాసరి సాంబగౌడ్, ఇందారపు సంతోష్ శర్మ లక్ష్మణాచారి, సోషల్ మీడియా కన్వీనర్ రాచకొండ రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, సత్యనారాయణ, ఓదేలు, తిరుతపి, స్వామి, లక్ష్మి, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌గౌడ్, శ్రీనివాస్ ,విజయ్, వెంకటేష్, రమేష్‌లను ఎకున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి మంచి భవిష్యత్తు

ఆసిఫాబాద్‌రూరల్ ,ప్రభాతవార్త :



క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందని డిటిడీఓ మణెమ్మ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆదర్శ పాఠశాల క్రీడా మైదానంలో చివరి దశ ఎంపిక పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు ప్రత్యేక గిరిజన క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా పాదర్శకంగా, గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి క్రీడలను ప్రారభించినట్లు తెలిపారు. గత నెలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జిల్లా స్థాయిక్రీడ పాఠశాలల ప్రవేశ ఎంపిక పోటీలు నిర్వహించుకొని, అక్కడ మంచి, ప్రతిభ, నైపుణ్యం కనబరిచిన 151 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. అంతకు ముందు క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ ఎంపిక పోటీల ప్రక్రియను ఏసీఎంఓ ఉద్దవ్, ఆసిఫాబాద్ డివిజన్, ఏటీడిఓ క్షేత్రయ్య, జీసిడిఓ శకుంతల, జిల్లా క్రీడల అధికారి మధుసూన్, క్రీడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉ పాధ్యాయ బృందం, క్రీడ శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో బీజేపీ ఆధర్యంలో నిరసన దీక్ష

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



బీజేపి ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ సోమవారం పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో మా నౌకర్లు మాగ్గవ్వలే నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ ఆదేశాల మేరకు నిరసన దీక్ష చేపట్టినట్లు తెలిపారు. గ్రూప్-1 పరీక్షకు సంబంధించి ఒక్కొక్క విషయం వెలుగు చేస్తున్న కొద్ది టీఎస్‌పీఎస్‌సి స్కాం అనుకున్న దానికన్న చాలా పెద్దది ఉన్నట్లు తెలుస్తుందని అన్నారు. జగిత్యాల జిల్లాలోని ఓ మండలంలో 50 మందికిపైగా మెయిన్స్‌కు అర్హత సాధించారని, ఒక చిన్న గ్రామం నుండే 6 గురు క్వాలిఫై అయ్యారని వీళ్లంతా అధికార పార్టీ నేతల బంధువులు, వాళ్ల వద్ద పనిచేసే వారు కావడం గమనార్హం అన్నారు. ఈ విషయంపై తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యాక్షుడు చన్కపురి గణపతి, సెక్రటరి భాస్కర్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా ఓబీసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందాడే సుధాకర్, జిల్లా ఉపాధ్యాక్షుడు పార్వతి శంకర్, మండల అధ్యక్షులు వికాస్ గరామి, ప్రధాన కార్యదర్శి చెరాల శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యాక్షులు దెబ్బటి శ్రీనివాస్, ఆయా మండలాల బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## మొక్కల ఎదుగుదలకు జీవనామృతాన్ని అందించాలి

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలోని ఫారెస్ట్ నర్సరీని ఆసిఫాబాద్ డీఎఫ్ఓ నీరజ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల ఎదుగుదలకు క్రమం తప్పకుండా ప్రతీ రోజు జీవామృతాన్ని ప్రతీ మొక్కకు అందించాలని, ప్రతీ మొక్క మీటరు ఎత్తు పెరిగాలని సూచించారు. ఆయనతో పాటు ఎఫ్‌డీఓ విజయ్‌కుమార్, ఎఫ్ఆర్ఓ అప్పలకొండ, ఎఫ్ఎస్ఓ భగవంతరావు,ఎఫ్‌బీఓలు శ్రీవిద్య నాగేందర్‌లు ఉన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర కరపత్రాలు విడుదల

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలో ప్రతీ సంవత్సరం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే శోభాయాత్ర కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఏప్రిల్ 6వ తేదీ గురువారం రోజున ఉదయం 9 గంటలకు బాలభారతి స్కూల్ వద్ద గల హనుమాన్ మందిర్ నుండి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమవుతుందని ఈ శోభాయాత్రలో హనుమాన్, ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలతో పాటు ప్రత్యేకంగా నాసిక్ నుండి డోల్ వాయించే వారితో పట్టణ పురవీధులు, మార్కెట్‌ల్లోని ప్రధాన వీధుల గుండా శోభాయాంత్ర నిర్వహిస్తామని భజరంగ్‌దళ్ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్, విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు హనుమంతరావు, రాష్ట్రీ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ విభాగ సేవ ప్రముఖ్ రంగస్వామి, కీర్తి రాజు, బైండ్ల చిన్న, బైరి ఆంజనేయులుగౌడ్, ఆరుణ్‌లోయ, అంగల సంతోష్, చిట్టి సురేష్, విక్కీ,పెద్ది హరీష్, అల్లంకి శివ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అపార నష్టం

దహెగాం,ప్రభాతవార్త :



అకాల వర్షాలు అపార నష్టాన్ని మిగిల్చాఇయ. సోమవారం వడగళ్ల వానతో వరి, మొక్కజొన్న, మిర్చి పంట, పుచ్చకాయల తోటలకు నష్టం వాటిల్లింది. ఆదివారం విదురు గాలులతో భారీ వర్షం పడింది. వాతావరణం మార్పులతో భారీ వర్షాలు పడడం వల్ల అన్నదాతకు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వర్షంలో తడిచి రైతుకు చాలా నష్టం కలిగింది. వడగళ్ల వాలతో వరిగింజ తాలుపోయి పంట దిగుబడి ఘణనీయంగా తగ్గుతుందుని రైతులు అంటున్నారు. ఇంకా వర్షాలు ఉన్నందున చాలా పంట నష్టం కలిగే అవకాశం ఉన్నందున వ్యవసాయాధికారులు పంటలను పరిశీలించి నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని కోరారు.

## సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు సూచించారు. సోమవారం సాయంత్రం జాతీయ పోషణ పక్షం సందర్భంగా ఉట్నూర్ పట్టణంలోని సీడీపీఓ కార్యాలయంలో ఐసీడీఎస్ సిబ్బందికి, అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భినులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం వైఫల్యాలను ప్రజల ముందుంచుతాం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కేంద్రం వైఫల్యాలను బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో ప్రజల ముందుంచుతామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర సరకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను భారీగా పెంచి, కేంద్ర సామాన్యుని నడ్డి విరుస్తోందన్నారు. అంతర్జాతీయ విపణిలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్ ధరలను



పెంచుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో పెరిగిన పెట్రోల్ ధరలను నిరసిస్తూ ఇదే బీజేపీ నేతలు ధర్నాలు చేశారని గుర్తు చేశారు. ఉజ్వల పథకం కింద పేదలకు ఉచితంగా గ్యాస్ ఇస్తామని చెప్పి గ్యాస్ ధరలను రూ.1200లకు పెంచారని మండి పడ్డారు. ఈనెల 26న నిర్వ హించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్య క్షులు రోకండ్ల రమేశ్, నాయకులు సాజి దోద్దిన్, గంగారెడ్డి, జగదీష్, రాజు, భాస్కర్, మల్లేష్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈటల రాజేంధర్ జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీలో సోమవారం రోజు రాష్ట్ర మాజీ ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేంధర్ జన్మదిన వేడుకలను ముదిరాజ్ సంఘ నాయకులు, ముదిరాజ్‌లు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో ఈటల రాజేంధర్ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్‌చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కీలకపాత్ర పోషించారని, ఉద్యమాన్ని ముందుండి పోరాడారని తెలిపారు. తెలంగాణ తొలి ఆర్థికశాఖ మంత్రిగా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా, కరోనా కాలంలో ఈటల రాజేంధర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన బాటలోనే తెలంగాణ రాష్ట్రం చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలబడి నిరుద్యోగుల సమస్యలతో పాటు ఇతర సమస్యలపై నిరంతరం పాటుపడుతున్న ఈటెల రాజేంధర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండా లని మనసారా కోరు కుంటు న్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయనను ఒక ఉన్నతస్థానంలో చూడాలని కోరు కుంటు న్నామని హరీష్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ ముదిరాజ్ వమాసభ నిర్మల్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు భర్న చిన్నయ్య ముదిరాజ్, నిర్మల్ జర్నలిస్టు సంఘం కార్యవర్గ సభ్యులు సట్ల హనుమాండ్లు, నాయకులు మందుల భీమేష్ ముదిరాజ్, నిర్మల్ పట్టణ యువత విభాగం నాయకులు పాతర్ల నరేష్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని నలుగురు ఉపాధ్యాయులకు షోకాజు నోటీసు

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల పొన్కూర్(స్వర్ణ) నందు పనిచేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులలో ఒకరోజు ఒకరు మాత్రమే పాఠశాల విధులకు హాజరుకాగా, మిగతా నలుగురు ఉపాధ్యాయులు గైర్హాజరయ్యారు. వీరు తరచుగా పాఠశాల విధులకు సమయానికి హాజరుకావడం లేదని, గైర్హాజరవుతున్నారని పోషకుల నుంచి ఫిర్యాదులు అందినట్లు, వీరి ఒకరోజు వేతనాన్ని నిలుపుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీంధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమవారం రోజు పాఠశాలను సందర్శించే సమయానికి కూడా వీరు ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరయ్యారని, వీరు తరచుగా పాఠశాలకు గైర్హాజరవుతున్నారని, సమయ పాలన పాటించడం లేదని తెలిసింది. పొన్కూర్(స్వర్ణ) పాఠశాలకు సమయానికి హాజరుకాని నలుగురు ఉపాధ్యాయులు ఎం.మంగులాల్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, టి.శ్రీనివాస్ ఎస్‌జిటి, ఎం.గిరీష్ కుమార్ ఎస్‌జిటి, ఎం.శ్రీనివాస్ ఎస్‌జిటి లకు షోకాజు నోటీసులు నలుగురు ఉపాధ్యాయులకు ఒకరోజు వేతనాన్ని నిలుపుదల చేయాల్సిందిగా స్వర్ణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దశరథ్‌ను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులందరూ పాఠశాల విధులకు సమయానికి హాజరుకావాలని, లేనిచో సదరు ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మృతిడి కుటుంబానికి పరామర్శ

హాజీపూర్, ప్రభాతవార్త

మండలంలోని ఘడ్‌పూర్ గ్రామానికి చెందిన జాల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ సోమవారం పరామర్శించారు. జాల మల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రేమ్‌సాగర్ వెంట తూముల నరేష్, పూదరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



ప్రజావాణి కార్యక్రమంలో అందిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వాంకిడి మండల కమాన గ్రామ పంచాయతీ పూనగూడ గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ దరఖాస్తులు ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పోడు పట్టాల పంపిణిలో భాగంగా తాము దరఖాస్తు చేసుకన్నామని మాకు సంబంధిత భూములకు సర్వే నిర్వహించాలని కోరారు. జైనూర్ మండలం ఐరేగాం గ్రామానికి చెందిన మేస్రం సుజాత తాను ఊసేగాం మెయిన్ సెంటర్‌లో సహాయకురాలిగా మూడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నానని, ఊసేగాం 2 మినీ సెంటర్లలో ఉన్నందున తనను బదిలీ చేయానలి కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహెగాం మండలం గిరివెల్లి గ్రామానికి చెందిన అల్లూరి శంకర్ తాను గ్రామ శివారులో భూమిని కొనుగోలు చేశానని ఒక వ్యక్తి ఇట్టి భూమిని తన పేరిట పట్టా చేసుకున్నారని, పట్టాను రద్దుచేసి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిశీలించి పరిష్కారం దిశగా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో గత మూడు రోజులు క్రితం ఉరుములు, మెరుపులు ఈదురుగాలులు రాళ్ల వర్షం కురిసింది. ఆ వడగళ్ల వానకి వేల ఎకరాల్లో మొక్కజొన్న, నువ్వులు, మిర్చి, మామిడి వంటి పంటలు నేలకొరిగాయి. రెక్కలు ముక్కలు చేసుకొని శ్రమించి పండించిన పంట చేతికి రాక ముందే నేలపాలైదని రైతులు వాపోతున్నారు. సోమవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆయా గ్రామాల్లో పర్యటించారు. నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను ముఖ్యమంత్రి కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తామని తెలపారు. వీరితో వ్యవసాయ శాఖ అధికారులు ఏవో విశ్వామిత్ర, ఏఈవోలు, నాయకులు, రైతులు ఉన్నారు.

## అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కేజీబీవీ జైనథ్ పాఠశాల విద్యార్థినిలు సోమవారం అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా పాఠశాల విద్యార్థినులు పిచ్చుకల కోసం నీళ్లు, ధాన్యమును ఏర్పాటు చేసి వాటి సంరక్షణ కోసం తమ వంతు బాధ్యతని నిర్వర్తించారు. అలాగే ఎండాకాలం వచ్చిందంటే ప్రతి ఒక్కరూ కూడా వారి వారి ఇండ్ల దగ్గర గాని చెట్టుకు ఒక డబ్బాను గాని లేదా చిప్పలు గాని తగిలించి పక్షులకు నీటిని ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ హాస్టల్ ఎస్ఓ వీణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీఎస్ఎస్ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని మంచిగా చదివి సమాజంలో గొప్ప స్థాయిలో నిలబడాలని 10వ తరగతి పరీక్షల రాష్ట్ర పరిశీలకులు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలను తన బృందంతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్‌లపై అరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా, జాగ్రత్తగా పరీక్షలను రాయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పరీక్షల సమయంలో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ప్రత్యేక తరగతులు, అల్పాహారం పై ఉపాధ్యాయులు చూపుతున చొరవ, శ్రద్ధ అభినందనీయమని ఉండాలన్నారు. 100శాతం రిజల్ట్ తీసుకోరావాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల, విద్యార్థులపై ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారులు కె.నర్సయ్య, అశోక్, ప్రతాప్, ప్రధానోపాధ్యాయుడు గోపాల్ సింగ్, ఉపాధ్యాయులు రవీంద్రచారి, నాందేవ్, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసమ్మేళనం నిర్వహణ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**-ఆరోపణలు నిరుపించకుంటే పరువు నష్టం దావా వేస్తాం**

**-సమన్వయ కర్తలు కొమరగిరి వాణిశ్రీ, రాజా రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త




గత నెలలో నిర్వహించిన సిసిసి సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థులు మహా సమ్మేళనం కార్యక్రమ నిర్వహణ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మహా సమ్మేళనం సమన్వయ కర్తలు కొమరగిరి వాణిశ్రీ, రాజా రెడ్డి అన్నారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం కార్యక్రమానికి సంబంధం లేని వ్యక్తులు వ్యక్తిగత కక్షలతో మహా సమ్మేళనం ప్రాశస్త్యాన్ని, పాఠశాల విలువలు తగ్గిస్తూ కార్యక్రమం అనంతరం ఒక సంఘంగా ఏర్పాడి అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మహా సమ్మేళనం నిర్వహణ కొరకు డబ్బులు సేకరణ, నిర్వహణ ఖర్చులు పూర్తిగా ఆన్ లైన్ ద్వారా అవకతవకలకు తావులేకుండా పారదర్శంగా చేసినట్లు తెలిపారు. మహాసమ్మేళనం జాయింట్ అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న ఉపాధ్యాయులను కూడా అగౌరవపరిచే విధంగా వారి పేర్లను వాడుతూ వారిని మనస్థాపానికి గురి చేస్తున్నారని అన్నారు. మహా సమ్మేళనం జాయింట్ అకౌంట్ ఏర్పాటు చేసి 30,40,362 రూపాయలు సేకరించినట్లు మహా సమ్మేళనం నిర్వహణ, పాఠశాల కోసం మొత్తం 28,03,530 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. మహా సమ్మేళనం నిర్వహణ 40లక్షల రూపాయలు వసూలు చేసి వ్యక్తిగతంగా వాడుకున్నామని కొంతమంది వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తూ కార్యక్రమ నిర్వాహకుల మర్యాదకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని, వారు చేసిన ఆరోపణలకు సాక్ష్యాధారాలు చూపని ఎడల, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కార్యక్రమ నిర్వాహకుల పై నిరాధారమైన ఆరోపణలు చేసిన సంఘం సభ్యుల పై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాపోలు విష్ణువర్ధన్ రావు, దొనికెన సమ్మయ్య, దప్పు సమ్మయ్య, శ్యాంసుందర్ రెడ్డి, కె.తిరుపతి, పి.సురేందర్ రెడ్డి, పి.సురేందర్, జక్కుల మల్లేష్, గోసిక మనోజ్, నల్ల సంపత్, రేఖ టాగూర్, శంకర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కిడ్నీ అవగాహన సదస్సు

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలోని సిఈఆర్ క్లబ్‌లో నేడు ఉదయం 9.30గం॥ల నుండి శ్రీరాంపూర్ ప్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధుల పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డిజిఎం(పర్సనల్) అరవింద రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో కిడ్నీ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగులు స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిరుతపులి సంచారం

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలం ఝరి(బి) గ్రామ శివారులో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. సోమవారం గ్రామానికి చెందిన రైతు బొడ్డళ్ల సాయినాథ్ పొలం పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా చిరుతపులి కనిపించింది. భయభ్రాంతులకు గురైన రైతు చెట్టు ఎక్కి గ్రామస్థులకు సమాచారం అందించాడు. గ్రామస్థులు పొలానికి చేరుకునే వరకు చిరుత పారిపోయింది. దీంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు చిరుత నుంచి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సభ, కాగడాల ప్రదర్శనను విజయవంతం చేయాలి

**-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి**

నస్పూర్, ప్రభాతవార్త



ఈ నెల 23న బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించనున్న షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సభ, కాగడాల ప్రదర్శనను పార్టీ శ్రేణులు, నాయకులు, యువజన విద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి కోరారు. ఈ మేరకు సోమవారం నస్పూర్ పట్టణంలోని నర్సయ్య భవన్‌లో సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు ఉరి కంబం ఎక్కారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగేష్, మండల నాయకులు తంగళ్ళ పల్లి సురేష్, కొత్తూరి నంబయ్య, జడల శ్రీనివాస్, ఎండి రషీద్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ ర్యాలీ

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణపై రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్ మన గ్రామంలో చెక్‌డాం నిర్వహించడం జరిగింది. ఈ వాటర్ ట్యాంక్ నిర్వహించడం జరిగింది. అలాగే సోలార్ కూడా ఇవ్వడం జరిగింది. మన ఇంటిలోపల ప్రతీ ఒక్కరూ కూడా ఎన్ఆర్ఈజీయస్ ద్వారా ఇంకుడు గుంతలు కట్టుకుంటే భూగర్భ జలాలు పెరుగుతాయని వివరించారు. విద్యార్థులు తమ తల్లితండ్రులకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సారిక, ఉపాధ్యాయులు విఠల్, హెచ్ఎం సాయన్న, రజిని, అలేఖ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి విక్రం, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి గైక్వాడ్ సాయినాథ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సభ్యులకు శిక్షణ

దంతాలపల్లి, మార్చి20, ప్రభాతవార్త

మరుగుదొడ్ల వినియోగం ప్రభు త్వ కార్యాలయాల్లో ద్రవ్య వ్యర్థాల సక్రమ నివారణ, ప్లాస్టిక్ నిర్మూలన పలు అంశాలపై సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ద్వాక్రా మహిళలు, ఆశా, అంగన్వాడీ, ఫీల్డ్ అసిస్టెంట్లు నలుగురి సభ్యులతో కూడిన బృందానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లాప్రజాపరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని సభ్యులకు పలు అంశాలపై శిక్షణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందిన సభ్యులు గ్రామాలకు వెళ్లి గ్రామసభల ద్వారా పారిశుద్ధ్యంపై ప్రణాళికలు తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఒల్లాద్రి ఉమ, సొసైటి చైర్మన్ రాము, రైతుసమితి మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, పంచాయతి అధికారి అప్సర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టిన కేసీఆర్

**- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డా.పడకంటి రమాదేవి**

**- బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన దీక్ష**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ నిరుద్యోగ యువత నోట్లో మట్టికొట్టారని, తన ఇంటికే ఐదు ఉద్యోగాలు ఇచ్చుకున్న కేసీఆర్ ఇప్పుడు బీఆర్ఎస్ నేతల పుత్ర రత్నాలకు, బంధువులకు ప్రభుత్వ కొలువులు ఇప్పించే కుట్ర చేశారన్నారు. ప్రభుత్వ నియామకాల్లో అక్రమాలకు పాల్పడి 30 లక్షల మంది యువతీ, యువకుల జీవితాలను ఆగం చేశారని ఎద్దేవచేశారు. గ్రూప్1 పరీక్షకు సంబంధించి ఒక్కొక్క విషయం వెలుగుచూస్తున్న కొద్ది టిఎస్‌పిఎస్‌సి స్కాం అనుకున్న దానికన్నా చాలా పెద్దదని అర్థమవుతోంది. బీఆర్ఎస్ నేతల పిల్లలు,బంధువుల వారివద్ద పనిచేసే వాళ్లను గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షల్లో క్వాలిఫై చేసినట్లు తెలుస్తోందన్నారు. జగిత్యాల జిల్లాలోని ఓ మండలంలో 50 మందికిపైగా మెయిన్స్‌కు అర్హత సాధించారని, ఒక చిన్నగ్రామం నుంచే ఆరుగురు క్వాలిఫై అవడం ఎలా సాధ్యమవుతుందని అన్నారు. వీళ్లంతా ప్రతిభావంతులు అనుకుంటే పొరపాటేనని అన్నారు. బీఆర్ఎస్ నేతల కొడుకులు, బంధువులు, వాళ్లవద్ద పనిచేసే వాళ్లు కావడం వల్ల వీళ్లకు అక్రమంగా ఉద్యోగాలను కట్టబెట్టారని మండిపడ్డారు. నలుగురు బీఆర్ఎస్ సర్పంచ్‌ల కొడుకులు, సింగల్‌విండో చైర్మన్ కొడుకుతో పాటు ఒక జడ్పీటిసి బాడీగార్డు కొడుకు కూడా ఎలా క్వాలిఫై అయ్యారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సర్పంచ్ కుమారుడికి అర్హతలు లేకున్నా దొడ్డిదారిన క్వాలిఫై చేశారని, ఇదంతా కేసీఆర్ కొడుకు కనుసన్నల్లో జరిగిందన్నారు. ఇందుకు ఒక్కొక్కరి దగ్గర నుంచి 3 నుంచి 5 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సమాచారమన్నారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నయిం డైరీ, టాలీవుడ్ డ్రగ్స్, మియాపూర్ ల్యాండ్ కేసు, ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ సూసైడ్ కేసు తరహాలోనే పేపర్ లీకేజీ కేసును సైతం సిట్‌కు అప్పగించి పక్కదారి పట్టించే కుట్ర జరుగుతోందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులను వంచించిన కేసీఆర్ ప్రభుత్వం 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అప్పాల గణేష్ చక్రవర్తి, అలివేలు మంగ, కొరిపెల్లి శ్రావణ్‌రెడ్డి, రాజేందర్, రాచకొండ సాగర్, రజిని, అనుముల శ్రావణ్, వెంకటేష్, నారాయణగౌడ్, లింగారెడ్డి, ప్రేమ్ కుమార్, లింగారెడ్డి, విలాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం

నెల్లికుదురు, మార్చి 20, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎంపి పిఎస్ ప్రైమరి పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపా ధ్యాయులుగా ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిం చారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కమిటీ చైర్మెన్ కుమ్మరికుంట్ల మౌనేందర్ ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ..... నేడు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్న ఈ పాఠశాలలో విద్యార్థులు చిన్నవారైనప్పటికి వివిధ నైపుణ్యాలతో చాల చక్కగా స్వయం పాలన దినోత్సవంను నిర్వహించిన చిన్నారుల ప్రదర్శ ఆమోఘం అన్నారు. నిజజీవితంలో క్రమశిక్షణతో చదువుకుని బావి భారత పౌరులుగా ఎదిగి, ఉన్న ఊరు, చదువుకున్న పాఠశాల, విద్యా నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు బొమ్మరాతి సాయిలు, లక్ష్మన్, శ్రావణి,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.